# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

రామారావు వైజాగ్ స్టేట్‌బ్యాంక్‌లో పని చేస్తున్నాడు. తునిలో సొంత ఇల్లు ఉండడంతో తుని నుండి వైజాగ్ ట్రైన్‌లో సీజను టిక్కెట్‌పై అప్ అండ్ డౌన్ చేస్తూ ఉంటాడు. పిల్లలకు వేసవి సెలవులు ఇవ్వడంతో ఎంతో కాలంగా అనుకుంటున్న కాశీ యాత్రను పూర్తి చేయాలనే సంకల్పంతో భార్యా సమేతంగా కాశీకి బయలుదేరాడు. ఆ కాశీ విశ్వేశ్వరుని దయవలన అతని కాశీ యాత్ర అంతా చాలా సజావుగా జరిగింది. రాష్ట్రంగాని రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందనని భయపడిన రామారావుకి అసలు ఏమాత్రం ఇబ్బంది కలగక పోవడంతో ఎంతో ఆనందంతో తునికి తిరుగు ప్రయాణమయ్యాడు.

## సీజనర్స్



- ఎస్.నాగేంద్రప్రసాద్

ఖరగ్‌పూర్ స్టేషన్‌లో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ కోసం ప్లాట్‌ఫారంమీద వెయిట్ చేస్తున్నాడు. ఇంతలో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ మరికొద్దిసేపట్లో మూడవ నెంబర్ ప్లాట్‌ఫారమ్‌కు వచ్చునని ఎనౌన్సర్ చెప్పడంతో బ్రతుకు జీవుడా అనుకుంటూ లగేజీతోసహా బయలుదేరాడు. ఎంత నడుస్తున్నా తరగని ఆ ప్లాట్‌ఫారాన్ని, అంత పొడవుగా కట్టించిన రైల్వే డిపార్ట్‌మెంట్ వాళ్లని మనసులో తిట్టుకుంటూ ఆయాసపడుతూ మూడవ నెంబర్ ప్లాట్ ఫారంమీదకు చేరుకున్నాడు. ఐతే అంత పొడవు రైల్వే ప్లాట్‌ఫాం మన ఇండియాలో ఉండడం గర్వకారణమని తరువాత తెలుసుకున్న రామారావు ఆ ఘనతను సాధించిన రైల్వే వాళ్లను మనసులోనే అభినందించాడు. అనుకున్న సమయానికి ట్రైన్ రావడంతో తమకు కేటాయించిన బెర్త్‌ల్లో కూర్చుని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రామారావు.

ట్రైన్ మెల్లమెల్లగా స్పీడ్ అందుకుంటోంది. పిల్లలు ఆటల్లో పడిపోయారు. పెద్దవాళ్లు పిచ్చాపాటి మాటలతో కాలక్షేపం చేస్తున్నారు. "సార్! మీరు ఎంతవరకు వెళ్తున్నారు?'' రామారావు ప్రక్కనే కూర్చున్నతను బెంగాలీలో అడిగాడు.

"నాకు బెంగాలీ రాదు'' మర్యాదగా ఇంగ్లీషులో చెప్పాడు రామారావు.

"సారీ'' అంటూ అతను అదే ప్రశ్నను తిరిగి ఇంగ్లీషులో అడగడంతో తాము ఎక్కడికి వెళ్తున్నదీ చెప్పాడు రామారావు.

తరువాత వారిద్దరి సంభాషణ వచ్చీరాని హిందీలోనే జరిగింది. వారి సంభాషణ వింటున్న రామారావు భార్యకి, భర్త హిందీలో మాట్లాడే విధానం, మధ్యమధ్యలో అతను పదాలు తెలియక పడుతున్న అవస్థని చూసి నవ్వు రావడంతో రామారావు చూడకుండా అటువైపు తిరిగి ముసిముసిగా నవ్వుకుంది.

ట్రైన్ కటక్ రావడంతో తెలుగు పుస్తకాలు దొరికితే కొందామని దిగిన రామారావుకి అక్కడ లేటెస్ట్ తెలుగు పత్రికలు చూసి ఆనందపడిపోయి వాటిని కొని కదులుతున్న ట్రైన్ ఎక్కాడు.

పిల్లలు ఆకలి అని ఏడుస్తుంటే ఇంకా మీల్స్ తీసుకురాని వాడ్ని మనసులోనే తిట్టుకోబోయాడు. ఇంతలో భోజనాలు రావడంతో అతని కోపం కాస్తా ఆకలిగా మారిపోయింది. వారంరోజులుగా ఉప్పూకారంలేని తిండి తిని తిని అతని నోరు చప్పబడిపోవడంతో "ఇదిగో నువ్వు ఇంటికి వెళ్లిన వెంటనే మంచి ఊరగాయ అన్నం పెట్టు తెల్సిందా'' భార్యతో నవ్వుతూ అన్నాడు.

ట్రైన్ బరంపురం చేరేసరికి సాయంత్రం ఐదయింది. బరంపురంలో సగంమంది తెలుగువాళ్లే ఉంటారని తెలుసుకుని కనీసం ఇప్పుడైనా తెలుగు మాట వినవచ్చునని ఎంతో సంబరపడ్డాడు.

అతను కోరుకున్నట్లే అతని ప్రక్కసీట్లో ఎవరో తెలుగువాళ్లే ఎక్కడంతో వారితో తెలుగులో సంభాషిస్తూ "అబ్బా...తెలుగు మాట విని ఎంతో కాలమైనట్లు వుంది. మీ మాటలు వింటుంటే చెవిలో అమృతం పోసినట్లుగా వుంది'' సంతోషంగా అన్నాడు రామారావు.

ట్రైన్ పలాసా చేరేసరికి సుమారు ఏడుగంటలు కావస్తోంది. మీల్స్ ఆర్డర్ కోసం పేన్ట్రీవాడు వచ్చాడు.

"ఏమండీ! మనం అనకాపల్లి వెళ్లేసరికి ఏ అర్ధరాత్రో అవుతుంది. అంత రాత్రివేళ మీ వదినగార్ని ఇబ్బంది పెట్టడం బాగోదు. పైగా పిల్లలు అంతసేపు ఆకలితో ఉండలేరు' అంది భార్య.


నిజమే తాము డైరెక్టుగా తుని వెళ్లకుండా మధ్యలో అనకాపల్లిలో అన్నయ్యగారింట్లో దిగాలి. ఎందుకంటే మర్నాడు అన్నయ్యగారి అమ్మాయికి నిశ్చితార్థం. అందుచేత మళ్లీ తుని వెళ్లి వెనక్కెం వస్తావు? ఏకంగా అనకాపల్లిలో దిగి పని అయిన తరువాత వెళ్లమని అన్నయ్య ముందుగానే చెప్పడంతో మీల్స్‌కి ఆర్డర్ చేసాడు రామారావు.

ట్రైన్ పలాసాలో ఆగినప్పుడు బిలబిలమంటూ చాలామంది సీజనర్స్ కంపార్ట్‌మెంటులోకి ఎక్కి ఎక్కడపడితే అక్కడ కూర్చున్నారు. రామారావు పిల్లలిద్దరూ పైబెర్తుమీద ఆడుకుంటూ ఉండడంతో రామారావు బెర్తుమీద కూడా ఓ ఇద్దరు వచ్చి కూర్చున్నారు. వాళ్లని చూడగానే సీజనర్సని అర్థం అయిన రామారావు సీజనర్స్ కష్టసుఖాలు అనుభవపూర్వకంగా తెలుసుకునుక ఇంకేం మాట్లాడకుండా ఇరుకు అనిపించినా సర్దుకుని కూర్చున్నాడు. కొంతమంది సీజనర్స్ 'కొంచెం జరగండి మాస్టారు' అంటూ బలవంతంగా కొంతమందిని జరిపి మరీ కూర్చుంటున్నారు. అయితే వాళ్లలా బలవంతంగా కూర్చుంటున్నప్పుడు భార్య మొహంలో కనిపించిన ఫీలింగ్స్ అర్థం చేసుకున్న రామారావు తాను వాళ్లకి చోటిచ్చి తప్పు చేసానా అని తనని తాను ప్రశ్నించుకున్నాడు. ఏమైనా తాను చేసింది కరెక్టేనని సర్దిచెప్పుకున్న రామారావు భార్య వంక మాత్రం సూటిగా చూడలేకపోయాడు.



## జగన్మోహిని నమిత

కొంత కాలం గ్యాప్ తర్వాత నమిత తెలుగులో మళ్లీ నటిస్తోంది. దాదాపు పాతికేళ్ల క్రితం వచ్చిన 'జగన్మోహిని' సినిమానే మళ్లీ తీస్తున్నారు. జయమాలిని పోషించిన పాత్రని నమిత ధరిస్తోంది. తను తిరిగి తెలుగులో నటించడం ఎంతో ఆనందంగా వుందని చెబుతున్న నమిత మంచి పాత్రలు వస్తే తను తప్పకుండా తెలుగు చిత్రాల్లో నటిస్తానని చెబుతోంది.



సీట్లు దొరికిన సీజనర్స్ పిచ్చాపాటి మాట్లాడుకోవడం ప్రారంభించారు. అయితే అందులో కొంతమంది తమ ఆఫీసు విషయాల గురించి గట్టిగా మాట్లాడుతూ తోటి ప్రయాణికుల ఇబ్బందుల్ని పట్టనట్లుగా ప్రవర్తిస్తున్నారు. కొంతమంది ప్రబుద్ధులు రైలు ఎక్కిందే తడవుగా సైడు బెర్తులమీద చేరుకుని పేకాట ఆడడం ప్రారంభించారు. రామారావు పిల్లలిద్దరూ పైనుండి బాత్రూంకి వెళ్లడంకోసం కిందకు దిగారు. వారు దిగిందే తడవు ఒక మహానుభావుడు పైబెర్తు ఎక్కి నిద్రకు ఉపక్రమించాడు. రామారావులో ఏదో తెలియని బాధ కలిగింది. ట్రైన్ విజయనగరం చేరడంతో మీల్సుని సర్వ్ చేసాడు పేన్ట్రీవాడు. మీల్స్ తినాలంటే బెర్తునిండా జనం. పోనీ లేవమందామంటే ఏదో తెలియని మొహమాటం. ఓప్రక్క పిల్లలిద్దరూ ఆకలి అని ఏడుస్తున్నారు. అలా అన్నప్పుడైనా ఆ సీజనర్స్ వాళ్ల బాధని అర్థం చేసుకుని లేస్తారనుకుంటే వాళ్లు అదేం పట్టనట్లుగా ఎవరి లోకంలో వాళ్లున్నారు.

ఇంక ఉండబట్టలేక రామారావు భార్య "ఏంటండీ మన బెర్తుమీద అంత మంది కూర్చుంటే ఏం మాట్లాడరు. మీకు చెప్పడానికి మొహమాటం అయితే చెప్పండి. నేనే వాళ్లకి చెబుతాను'' మెల్లగా అతనికి మాత్రమే వినబడేలా అంది.

"అబ్బా... ఊరుకో. వాళ్లు వింటే బాగోదు. అయినా ప్రక్క స్టేషనులో దిగిపోతారుకదా. అప్పుడు తినొచ్చు'' నచ్చచెప్పబోయాడు రామారావు.

"ఏంటండీ... పక్క స్టేషనంటే వైజాగేకదా. మనం కూడా అక్కడే దిగి మరలా కోణార్క్ పట్టుకోవాలి'' భార్య గుర్తు చేసింది.

తన తెలివితక్కువతనానికి సిగ్గుపడుతూ "సరే...నేనలా ప్రక్కకి వెళతాను. ముందు పిల్లలిద్దరికీ అన్నం పెట్టు. తరువాత మనం తిందాము'' అంటూ తలుపువైపు నడిచాడు రామారావు.

అతని అతి మొహమాటానికి ఆశ్చర్యపడ్డ అతని భార్య 'ఏమిటో ఈ మనిషి?' అనుకుని పిల్లలిద్దరికీ భోజనాలు పెట్టింది.

ట్రైన్ మెల్లగా వైజాగ్ చేరడంతో అప్పటివరకూ కూర్చున్న సీజనర్స్ ఒకళ్ల తరువాత ఒకళ్లు దిగగా వారి వెనుకే రామారావు దంపతులు కూడా దిగి వెనుక వచ్చే కోణార్క్‌ను పట్టుకున్నారు.

★★★

కోణార్క్ వైజాగ్ నుండి బయలుదేరడంతో ఆలోచనల్లోపడ్డ రామారావు 'నిజమే! తను కూడా ఒక సీజనరే. తాను కూడా రోజూ ఇలా రిజర్వుడు కంపార్టుమెంటులోనే తోటివారితో కలసి ప్రయాణం చేస్తుంటాడు. తాము కూడా మిగతావారిని ఇలాగే జరగమని వారి ఇబ్బందుల్ని పట్టించుకోకుండా ప్రయాణం చేస్తూ కాలక్షేపం కోసం అక్కర్లేని విషయాలను చర్చించుకుంటూ ఉంటారు. కానీ ఈనాడు నిజంగా అలా చేయడం వలన తోటి ప్రయాణికులకు ఎంత ఇబ్బంది కలుగుతుందో అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు. అందుకే పెద్దలంటారు స్వానుభవం ఐతేగానీ ఏదీ తెలిసిరాదని. రామారావుకి భార్య అన్న మాటలు గుర్తుకువచ్చాయి.

'ఏమండీ! వీళ్లు ఇలా ఇష్టమొచ్చినట్లు రిజర్వుడు కంపార్టుమెంటులోకి ఎక్కుతుంటే టీసీలు అడ్డుకోరా?' అని.

నిజమే. రిజర్వుడు కంపార్టుమెంటులోకి ఎక్కుతున్న తమలాంటి సీజనర్సుకి టీసీలు కూడా అడ్డుచెప్పరు. బహుశా ఎంప్లాయిస్ అన్న గౌరవంతోనో, వీళ్లు రోజూ ప్రయాణం చేసేవాళ్లనో లేక కొంతసేపు ప్రయాణం చేసి దిగిపోతారనో, తనలాంటి సీజనర్స్‌ని చూసీ చూడనట్లుగా వదిలేస్తారు. తనలో తానే అనుకున్న రామారావుకి ఆలోచిస్తున్నకొద్దీ సీజనర్స్ వల్ల ఎంత ఇబ్బందో అర్థమయింది. ఇకముందు రిజర్వుడు కంపార్టమెంట్‌లోకి ఎక్కి తోటివారికి ఇబ్బంది కలిగించచూడదని గట్టిగా నిర్ణయించుకున్న రామారావు అనకాపల్లి స్టేషన్ రావడంతో తన ఆలోచనలనుండి బయటపడి అన్నగారి ఇంటివైపు బయలుదేరాడు.

★★★

రామారావు యధాప్రకారం డ్యూటీకి వెళ్లడంకోసం తుని స్టేషన్‌లో మిగతా సీజనర్సుతోపాటే ట్రైన్ కోసం నించున్నాడు. ఇంతలో తిరుమల ఎక్స్‌ప్రెస్ రావడంతో తోటివారితోపాటుగా తను కూడా రిజర్వుడు కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కి కూర్చున్నాడు.

రెండురోజుల క్రితం తమలాంటి సీజనర్స్‌వల్ల తోటి ప్రయాణికులకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ఆలోచించి ఎంతగానో మదనపడ్డ రామారావు అంతా మర్చిపోయి మరలా అదే పని చేస్తున్నాడు. ఎందుకంటే అతను కూడా ఓ సీజనరే కదా!

★

## 'అశోక చక్రం'

ఇది ఒక ధర్మచక్రం. ఇందులో 24 ఆకులు ఉన్నాయి. ఈ చక్రం గురించి మౌర్య సామ్రాజ్యంలో అనేక కథలున్నాయి. అశోక చక్రవర్తి పరిపాలనా కాలంలో తన రాజధాని అయిన సారనాథ్‌లోని అశోక స్తంభం యందు ఉపయోగించాడు. ఇది మన జాతీయ పతాకంలో చోటుచేసుకున్నది. దానిని 1947 జూలై 22న పొందుపరిచారు. ఈ అశోకచక్రం తెల్లని బ్యాక్‌గ్రౌండ్‌లో 'నీలి ఉదా' రంగులో ఉంది. ఈ అశోకచక్రంలో 'చక్ర' అనేది సంస్కృత పదం.

దీనికి అర్థం 'స్వయంగా తిరుగుతూ, కాలచక్రంలా తన చలనాన్ని పూర్తిచేసి మళ్లీ తన గమనాన్ని ప్రారంభించేది' అని. ఈ అశోకచక్రంలో 24 ఆకులకు భావాలున్నాయి. 1.ప్రేమ, 2.ధైర్యం, 3.సహనం, 4.శాంతి, 5.కరుణ, 6.మంచి, 7.విశ్వాసం, 8.మృందాతనం, 9.సంయమనం, 10.లాభాపేక్ష లేకుండుట, 11.త్యాగనిరతి, 12.నిజాయితీ, 13.కచ్చితత్వం, 14.న్యాయం, 15.దయ, 16.ఆహ్లాదం, 17.ఆర్ద్రత, 18.ధర్మాధర్మ విచక్షణ, 19.జాలి, 20.భగవంతునిపట్ల ఎరుక, 21.ఈశ్వరజ్ఞానం, 22.నైతికత, 23.పాపభీతి, 24.భగవంతునిపట్ల శ్రద్ధ, ఆసక్తి, భక్తి విశ్వాసాలు.

-కె.మంజువాణి

